క్లుప్తంగా

ఆకతాయిలకు దేహశుద్ధి

మనోహరాబాద్(తూప్రాన్):పరిశ్రమల వాడలో ఆకతాయిలకు స్థానికులు దేహశుద్ధి చేశారు. సోమవారం స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముప్పిరెడ్డిపల్లి పరిశ్రమలవాడలో మాసాయిపేటకు చెందిన ముగ్గురు యువకులు ఆదివారం రాత్రి స్కూటీపై పరిశ్రమల వాడలో హల్‌చల్ చేసినట్లు తెలిపారు. ఇది గమనించిన స్థానికులు వారికి దేహశుద్ధి చేశారు.

పాంపండ్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో పండ్ల తోటల పెంకపం, ఆయిల్‌ఫామ్ తోటలకు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా సోమవారం తెలిపారు. కమలాపూర్, టెంకటి గ్రామాల్లో పాంపండ్ పనులు, ఆయిల్‌పామ్ తోటను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఈజీ ఎస్ ఏపిఓ నవాజుద్దీన్ టీఏలు రమేశ్, స్వప్న, ఎఫ్ఏ లక్ష్మణ్ పరిశీలించారు.

నీటి ఎద్దడి నివారణకు కృషి



బోరుబావి తవ్వకం ప్రారంభిస్తున్న చైర్మన్

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు తనవంతు కృషి చేస్తానని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోతులబోగూడలో తన సొంత నిధులతో సోమవారం బోరుబావి తవ్వకం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతల సాయంతో సీసీ



ఆలయం వద్ద నిర్మించిన సీసీ రోడ్డు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద దాతల సాయంతో సీసీరోడ్డు నిర్మించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ఈఓ శ్రీనివాస్, సిబ్బంది కృషితో వివిధ ప్రాంతాలకు చెందిన దాతల నుంచి వస్తు రూపంలో సిమెంట్, ఇసుక, కంకర సేకరించి సుమారు రూ.30 లక్షల పైగా సీసీ నిర్మించారు.

నోట్‌బుక్కుల పంపిణీ



నోట్‌బుక్కులతో విద్యార్థులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని జీడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులతో పాటు నోట్‌బుక్కులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, ప్రతినిధులు రామకృష్ణ, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యురాలు ప్రియాంక తెలిపారు. సోమవారం అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఏఎన్‌ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కళాశాలలో శ్రమదానం

రామాయంపేట(మెదక్): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు చెత్తా చెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హిమజ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాగౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

శివ్వంపేట(నర్సాపూర్): మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్: ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్ర తతో ఆరోగ్య ంగా ఉంటామని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ కోరారు. స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద పలువురు అధికారులతో కలిసి ఆయన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ జైత్‌రాంనాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సృజన, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరళ, కౌన్సిలర్లు లలిత, సిద్ధిఖా, సురేష్, రాంచందర్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గోవింద్, పాఠశాల విద్యార్థులు, మహిళ సంఘం సభ్యులు, అధికారులు, ఎంపీడీఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట నర్సింహారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక, హరిజనవాడ పాఠశాల హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎం గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛగ్రామాలే లక్ష్యంగా పనిచేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ గ్రామం స్వచ్ఛంగా ఉండడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా అన్నారు. మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి వెంకటరాములు, పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీటీచర్లు, హెచ్‌ఎంలు తదితరులున్నారు.

రామాయంపేటలో ర్యాలీ

రామాయంపేట(మెదక్): స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారిపై కొనసాగింది. ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి

వెల్దుర్తి(తూప్రాన్): అందరూ మొక్కలు నాటాలని ఎంఈఓ యాదగిరి అన్నారు. పచ్చదనం – పచ్చదనంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభ నిర్వహించారు. పరిశుభ్రత, మొక్కల ప్రాముఖ్యతపై చర్చించారు. కుకునూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఎంఈఓ యాదగిరి పాల్గొని చెట్ల పెంపకం వలన కలిగే ఉపయోగాలను వివరించారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం పచ్చదనం–స్వచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించారు.

రేగోడ్(మెదక్): మండలంలోని అన్ని గ్రామాల్లో పచ్చదనం –స్వచ్ఛదనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీతారావమ్మ, ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ శ్వేత, పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్‌రావు కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్, హవేళిఘణాపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో రవీశ్వర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



చేగుంటలో..

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివా స్, ఎంపీఓ కలీముల్ల, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): గోమారంలో ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా హార్టికల్చర్ అధికారి ప్రతాప్‌సింగ్

నర్సాపూర్ రూరల్: మండలంలోని కాగజ్ మద్దుర్, రెడ్డిపల్లి గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథ కం ఏపీఓ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా హార్టికల్చర్ అధికారి ప్రతాప్‌సింగ్

శివ్వంపేట(నర్సాపూర్): పచ్చదనం పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా హార్టికల్చర్ అధికారి ప్రతాప్‌సింగ్ అన్నారు. సోమవారం స్వచ్ఛదనం – పచ్చదనంపై మండల పరిధిలోని గోమారంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి మనుగడ స్వచ్ఛమైన గాలిపై ఆధారపడి ఉందని, మొక్కలను నాటి వాటి పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాధవారెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహరెడ్డి, శ్రీనివాస్, వైద్యురాలు ప్రియాంక, వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.

వనమహోత్సవ ర్యాలీ

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో మండల ప్రత్యేక అధికారి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో వనమహోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నార్సింగిలో

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో స్వచ్ఛదనం – పచ్చదనం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, ఈఓ నాగభూషణం, ఏపీఎం అశోక్, ఈజీఎస్ ఏపీఓ రాజేష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ పాల్గొన్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): కుకునూర్‌లో..



రామాయంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్



నర్సాపూర్ : ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, కమిషనర్ జైత్‌రాంనాయక్



పెద్దశంకరంపేటలో ..



నార్సింగిలో ..



నర్సాపూర్ రూరల్: కాగజ్ మద్దూర్‌లో..

మొక్కలు నాటి పరిరక్షించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రపాల్



పిల్లికోటాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

మెదక్ మున్సిపాలిటీ: పట్టణ ప్రజలంతా తప్పనిసరిగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకోవాలని మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రపాల్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పిల్లికోటాల్ 12 వార్డులో స్వచ్ఛదనం – పచ్చదనం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటించి, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకీరాం సాగర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యూసుఫ్‌పేటలో మానవహారం



పాపన్నపేట(మెదక్): యూసుఫ్‌పేటలో మానవ హారం నిర్వహిస్తున్న విద్యార్థులు

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని యూసుఫ్‌పేట ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా ర్యాలీ చేసి, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి డీఎల్పీఓ సురేశ్‌బాబు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు పరిశుభ్రత పాటిస్తూ, పచ్చదనానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాలతీదేవి, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, డాక్టర్ సుజాత్ అలీ, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్‌లో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో స్వచ్ఛదనం – పచ్చదనంలో మండల ప్రత్యేక అధికారి, సీపీఓ మాన్యనాయక్ పాల్గొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ శరత్, తహసీల్దార్ ముసాదీక్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్‌లో..

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలు



శివ్వంపేట(నర్సాపూర్): తాళ్లపల్లితండా మినీ అంగన్‌వాడీలో సీమంతాలు చేస్తున్న టీచర్లు



అల్లాదుర్గంలో సీమంతాలు నిర్వహించిన సూపర్‌వైజర్ నాగమణి , ప్రత్యేక అధికారిణి కరుణ

అల్లాదుర్గం(మెదక్): మండలంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిణి కరుణ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, అంగన్‌వాడీ సూపర్ వైజర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసన్న, అక్షరాభ్యాసం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో సీమంతాలు, అన్నప్రసన్నం, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఖమర్ సుల్తాన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రాజమణి, అంగన్‌వాడీ టీచర్ నిర్మల గ్రామస్తులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల పరిధిలోని శేరీల అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం అనిత, ఆశవర్కర్ మంజుల, ఆయాలు మంజుల, శ్రీజ పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండలంలోని మల్లంపేట గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అందరూ మొక్కలు నాటాలి



అల్లాదుర్గంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీఓ శంకర్

అల్లాదుర్గం(మెదక్): అందరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని ఎంపీడీఓ శంకర్ పేర్కొన్నారు. సోమవారం అల్లాదుర్గంలో స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణ, డాక్టర్ అశ్విని, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మొక్కుబడిగా స్వచ్ఛదనం

- తూతూమంత్రగా కొనసాగిన ర్యాలీ
- పట్టించుకోని అధికారులు

మనోహరాబాద్(తూప్రాన్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారులు మొక్కుబడిగా నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో అధికారులు ర్యాలీ నిర్వహించి, ఫొటో దిగి వెళ్లిపోవడం శోచనీయం. సోమవారం మండలంలోని కూచారం గ్రామం, మరికొన్ని గ్రామాల్లో మాత్రమే స్వచ్ఛదనం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. మిగతా గ్రామాల్లో బ్యానర్‌తో ర్యాలీ చేసి, వెళ్లిపోయారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించడం మర్చిపోయారని ప్రజలు విమర్శించారు.



కూచారంలో మురుగుకాల్వలను శుభ్రం చేయిస్తున్న అధికారులు

అక్రమంగా ఇసుక దందా

చిలప్‌చెడ్(నర్సాపూర్): పంటపొలాల్లో ఇసుక ఫిల్టర్ చేసి, అక్రమ దందా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను గ్రామస్తులు పట్టుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన మండల పరిధిలోని అంతారం శివారులోని జయరాంతండా వద్ద సోమవారం జరిగింది. తండాకు చెందిన శ్రీనివాస్‌నాయక్ ఇసుకను ఫిల్టర్ చేసి, అక్రమ వ్యాపారం చేస్తున్నాడు. సోమవారం అతని మైనర్ కొడుకు ట్రాక్టర్‌లో ఇసుకలోడ్‌తో వెళ్తుండగా గ్రామస్తులు పట్టుకొని చిలప్‌చెడ్, కొడిపల్లి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రెండు మండలాల అధికారులకు మా పరిధి కాదని చేతులు దులుపుకున్నారు. దీంతో గ్రామస్తులు ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. దీంతో కొడిపల్లి ఆర్ఐ శ్రీహరి సంఘటన స్థలానికి వచ్చారు. కాగా అప్పటికే ట్రాక్టర్ యజమాని ట్రాక్టర్‌ను అక్కడి నుంచి తరలించాడు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక వ్యాపారాన్ని అడ్డుకోవాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

◆ **అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు**

కొడిపల్లి(నర్సాపూర్): అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న రెండు ఎరువుల దుకాణాలకు నోటీసులు ఇచ్చినట్లు ఏడీఏ పుణ్యవతి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని భాగ్యలక్ష్మి ఎరువుల దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అధిక ధరకుల ఎరువులు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదుతో తనిఖీ చేసి నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎరువుల స్టాక్, ధరల పట్టిక రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ స్వప్న పాల్గొన్నారు.

◆ **8 నుంచి ఢిల్లీలో నిరసన**

నర్సాపూర్: సుప్రీం కోర్టు తీర్పుతో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు భంగం కల్గుతుందని మాలల హక్కుల సాధన సమితి మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి అన్నారు. ఆమె సోమవారం మాట్లాడారు. ఈనెల 8 నుంచి 10 వరకు ఢిల్లీలోని నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ఆమె వెంట మాలల హక్కుల సాధన సమితి నాయకులు రమేష్, బాలమణి ఉన్నారు.

◆ **కిక్ బాక్సింగ్ నేషనల్ రెఫరీలుగా మురళి, నవీన్**



చిలప్‌చెడ్(నర్సాపూర్): కిక్ బాక్సింగ్ నేషనల్ రెఫరీలుగా మండలంలోని సోమక్కపేట గ్రామానికి చెందిన బెస్త మురళి, నవీన్ ఎంపిక అయినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోచయ్య, పూర్ణచందర్ తెలిపారు. సోమవారం జాతీయ స్థాయి రెఫరీలుగా ఎంపిక చేసిన వారికి నేషనల్ రిఫరీ కమిటీ చైర్మన్ సీమసెన్ ప్రశంస పత్రాలను అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్ పాల్గొన్నారు.

◆ **ఎమ్మెల్యే పరామర్శ**

పాపన్నపేట (మెదక్): మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం పాపన్నపేట మండలంలోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇందులో భాగంగా ముందుగా మిన్పూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆలయంలో భక్తుల సందడి**

పెద్దశంకరంపేట(మెదక్): శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

◆ **క్షీరాభిషేకం**

మెదక్ జోన్: ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతిచ్చి రాష్ట్రంలో ముందుగా అమలు చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మెదక్ పట్టణ ఉపాధ్యక్షుడు అమీరుద్దీన్, మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, ఎస్టీసెల్ నాయకులు పాల్గొన్నారు.

◆ **మెదక్‌రూరల్ ఎస్ఐగా మురళి**

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ రూరల్ ఎస్ఐగా మురళి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. టేక్మాల్ ఎస్ఐగా పని చేసిన మురళి బదిలీపై మెదక్‌రూరల్ ఎస్ఐగా వచ్చారు.

◆ **వైభవంగా కోటి పుష్పార్చన**

నర్సాపూర్ రూరల్: మండలంలోని రుస్తుంపేటలోని ఆత్మానంద ఆశ్రమంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం కోటి పుష్పార్చన (జిల్లేడు పూలు)తో నిర్వహించామని ఆత్మానంద ఆశ్రమ పీఠాధిపతి రాజయోగి వెంకటస్వామి తెలిపారు.

◆ **25వ రోజుకు చేరిన రైతుల దీక్షలు**

నర్సాపూర్: కొండపోచమ్మ కాల్వ వద్దు, సెమీ అర్బన్ ముద్దు అని, తమ భూములు సంగారెడ్డి రీచ్–2 కాల్వకు ఇవ్వమని రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 25వ రోజుకు చేరాయి. రిలే దీక్షలో రైతులు పాల్గొన్నారు.